# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 545 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 11 ఏప్రిల్ 2025

DIGITAL EDITION


# నా బ్రాండ్ 'యంగ్ ఇండియా..





## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్..

ప్రజా గొంతుక డెస్క్ రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ ఈజ్ మై బ్రాండ్ అన్నారు.కొందరు తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2 రూపాయలకే కిలో బియ్యం దివంతగ మాజీ సీఎం ఎన్టీఆర్ బ్రాండ్ అయితే తన బ్రాండ్ యంగ్ ఇండియా స్కూల్ అన్నారు. ఈ స్కూల్లో చేరే వారందరికీ 100 శాతం ఉద్యోగాలు ఇస్తామన్నారు. పోలీసుల పిల్లల చదువుల కోసం తమ ప్రభుత్వం గొప్ప ఆలోచన చేసిందన్నారు. అలాగే తెలంగాణలోనూ త్వరలోనే నర్సరీ ప్లే స్కూల్ అమల్లోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనది చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయి. నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరింది. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారు. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయి. ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు.హైదరాబాద్ లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్ ను గుర్తుంచుకుంటారని అన్నారు.



# పవన్

## డిప్యూటీ సీఎం కావడం

## ఏపీ ప్రజల దురదృష్టం..

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కల్వకుంట్ల కవిత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ అనుకోకుండా డిప్యూటీ ముఖ్యమంత్రి అయ్యాడని సెటైర్లు పేల్చారు కల్వకుంట్ల కవిత.పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదని ఆమె వెల్లడించారు. తాజాగా మీడియాతో మాట్లాడిన కల్వకుంట్ల కవిత%ొ% పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజలు హిందీ నేర్చుకోవాలన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించడమేంటని యాంకర్ అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా సమాధానం ఇచ్చారు. దురదృష్టవశాత్తు పవన్ కళ్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రి అయ్యారని చురకలాంటించారు. చేగువేరా ఆదర్శాలు నచ్చిన వ్యక్తి అప్పుడు రైటిస్ట్ ఎలా అయ్యారు అంటూ ఆగ్రహించారు. ఆయన చేసే ప్రకటనలు ఒకదానికొకటి విరుద్ధం గా ఉంటాయని మండి పడ్డారు. రేపు తమిళనాడు వెళ్లి హిందీ చేయబోమనైన ఆయన చెప్పవచ్చు అంటూ ఎద్దేవా చేశారు కల్వకుంట్ల కవిత.

## ఏఐజీ ఆస్పత్రికి గులాబీ బాస్..



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఫామ్‌హౌస్ నుంచి నేరుగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నారు. జనరల్ హెల్త్ చెకప్ కోసమే ఇవాళ ఆస్పత్రికి కేసీఆర్ వెళ్లారని తెలిసింది.గతంలో కేసీఆర్ ఎక్కువగా సోమాజీగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లేవారు. ఇప్పుడు ఆయన ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళు _తున్నారు.ఇలా ఆస్పత్రి మారడానికి కారణమేంటో తెలియరాలేదు.

## మూడు కోట్ల మందికి నాణ్యమైన సన్న బియ్యం..

ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. “ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటువంటి పథకం అమలులో లేదు,” అని మంత్రి తెలిపారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నట్లు, గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. “అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చాం,” అని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. “సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదే,” అని అన్నారు.

## అసభ్య వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అరెస్టు

ప్రజా గొంతుక డెస్క్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అనుచిత, తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ ను పోలీసులు అరెస్టు చేశారు.ఘటన గురించి తెలిసిన వెంటనే తెలుగు దేశం పార్టీ అధిష్టానం అతని వ్యాఖ్యలను ఖండిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అతని పై చర్యలకు కూటమి ప్రభుత్వం సిఫారసు చేసింది.ఈ నేపథ్యంలో వేగంగా కదిలిన పోలీసులు కిరణ్ ను అరెస్టు చేశారు. అతని సెల్ లోకేషన్ ఆధారంగా విజయవాడ-ఇబ్రహీంపట్నం ప్రాంతంలో గుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని వ్యక్తిత్వ హననం, కుటుంబ సభ్యులు, మహిళలు, ఆడబిడ్డలు, చిన్నారులపై నీచమైన వ్యాఖ్యలు చేసే సంస్కృతికి మొదటి నుంచి కూటమి ప్రభుత్వం వ్యతిరేకం గా ఉంది.



# గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి జెర్రీపోతుల ధనంజయ నిరసన తెలిపారు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ,పెట్రోల్ ,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రీపోతుల ధనుంజయ గురువారం చండూరు మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సిఐటియు గ్యాస్ బండతో నిరసన,తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూ:లు పెంచుతూ ఉత్తర్వులుజారీ చేయడమేమ నీ,ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన గ్యాస్ ,పెట్రోల్ డీజిల్,ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టానుసారముగా, పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు .కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడం వల్ల మధ్యతరగతి ప్రజల పైన భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ ,డీజిల్ ,ధరలు తగ్గించే వరకు ఆందోళనపోరాటాలు నిర్వహిస్తామని ధనంజయ తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మొగుదాల వెంకటేశం ,చిట్టి మల్ల లింగయ్య ,కే నరసింహ, గౌసియా బేగం, సిపిఎం నాయకులు బెల్లం స్వామి, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లగంటి లింగస్వామి ,అలివేలు, చంద్రమ్మ ,రవమ్మ, ఇరిగి యాదయ్య, గండూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం

సద్దలోని పల్లి గ్రామంలో... కిశోర బాలికలకు గర్భని స్త్రీలకు రక్తహీనత పై అవగాహన, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన, పిల్లలకు తల్లిపాలు అమృతం,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( ప్రజా గొంతుక):




జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో 1వ/ 2వ అంగన్వాడి కేంద్రాలలో నేడు గర్భని స్త్రీలకు కిషోర్ బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పిస్తూ.. రోజువారి ఆహార పదార్థాలు గుడ్లు పండ్లు ఆపిల్స్ మాంసం వంటివి తీసుకోవాలి అన్నారు. ఆడపడుచు కి 11 పాయింట్లు రక్తం ఉంటేనే మనం శక్తితో అన్ని పనులు చేసుకోగలము అన్నారు. తదుపరి ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒకరు మన చుట్టూ పక్కల పరిసరాలు పరిశు భ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత అనేది పాటించాలి, మనము ప్రతి పని చేసే ముందు చాలా జాగ్రత్తగా చేతులు కాలు సబ్బు తో కడుక్కోవాలి రోజువారి స్నానం చేసుకోవాలి వీటి అన్నింటిపై పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యమే మహాభాగ్యం... ఈ మహాభాగ్యం... ప్రతి ఒకరు పాటిస్తే ప్రపంచమేబాగుంటుందిఅన్నారు.ఆనాడు వైద్య నిపుణులు, చెప్పిన మాట అన్నారు. అలాగే బాలింతలు శిష్యులకు తల్లిపాలు అమృతం తల్లి పాలకు మించిన మరి ఒకటి ఉండదు, కాబట్టి ప్రతి బాలింతలు పిల్లలకు తల్లిపాలు పట్టించడం మీ...బాధ్యత అని సహా వివరంగా చెప్పారు. ఇక్కడ ఇంకో విషయం గర్భిణీ స్త్రీలు మంచి ఆహార పదార్థాలు తీసుకోవాలి రక్తహీనత పెరగాలంటే పండ్లు గుడ్లు ఆకుకూరలు బాగా ఆహారం సేకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమం అంగనవాడి టీచర్లు వెంకటేశ్వరమ్మ, సువర్ణమ్మ,ఘనంగా ఈ కార్యక్రమం జరిపారు.

# మైనారిటీ యువత తలరాతను మార్చే పథకం రాజీవ్ యువ వికాసం జహంగీర్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు









మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ మొహమ్మద్ ఫయాజ్ మైనార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుద్యోగ యువత ఉపాధి కోసం ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో 6 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు అందజేస్తుంది అన్నారు.. మధిర నియోజకవర్గం శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు మధిర మండలం, పట్టణంలోని ముస్లిం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మహిళలకు 20 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఉన్నట్టు తెలిపారు. ముస్లిం ప్రజలకు క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఇన్కమ్ సర్టిఫికెట్ సమర్పించాలని వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఏప్రిల్ 14 వరకు మాత్రమే అని గుర్తు చేశారు. 5 లక్షల మంది నిరుద్యోగులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి అందేలా ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారు.. కనుక ముస్లిం మైనార్టీ సోదరులు వెంటనే దరఖాస్తు చేసుకోగలరని మనవి ఆన్లైన్ దరఖాస్తు చేసిన తరువాత సంబంధిత కాగితాలను మున్సిపాలిటీ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం నందు అందజేయగలరు.. ఎవరికైనా ఆన్లైన్ చేయించుకోవడం ఇబ్బందులు కలిగిన అర్థం కాకపోయినా వివరాలకు మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 99892 74616 గారిని సంప్రదించగలరు... అని అన్నారు.సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ గౌసుద్దీన్ (షన్ను) మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు నూర్ మొహమ్మద్ రబ్బాని షేక్ గౌసుద్దీన్ దూదేకుల జానీ సుభాని షేక్ మస్తాన్ ఎండి రహీం మొదలవారు పాల్గొన్నారు





# సువార్తమ్మ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన...

-మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీలు,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో పాస్టర్ ప్రకాశం భార్య సువార్తమ్మ అనారోగ్యంతో రాత్రి మృతిచెందింది.ఈ విషయాన్ని తెలుసుకున్న గురువారం సువార్తమ్మ పార్తువదేహంపై కాంగ్రెస్ నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవారన్న,మాజీ ఎంపీటీసీ మహేష్ ,పాస్టర్ నివాసానికి చేరుకొనిసువార్తమ్మభౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అదేవిధంగా పిఏ తిమ్మప్ప కూడా ప్రకాశం కుటుంబాన్ని పరామర్శించారు.

# పెద్ద మారుర్ లో పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఏప్రిల్ 10:%-



%చిన్నంబావి మండలం పెద్దమరూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మార్చ్ 8 నుండి మార్చ్ 22 వరకు నిర్వహించడం జరుగుతుంది. బాలింతలు, గర్భవతులు, రక్తహీనత లేకుండా పోషకాలు గల ఆహారం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు తీసుకోవాలని, రక్తహీనత ఎక్కువగా కౌమార దశలో ఉన్న పిల్లలు గర్భవతులు, బాలింతలు, పిల్లలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి వీరు ఎక్కువగా ఆహారం తీసుకోవాలని, ఆహారంతో పాటు పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, అంగన్వాడీ కార్యకర్తలు బి గోవిందమ్మ, యస్ గోవిందమ్మ, అరుణ, ప్రాథమిక పాఠశాల ,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు, ఆశ, కిషోరబాలికలు పాల్గొన్నారు.


# మర్రిగూడ మండల తహసిల్దార్ బక్క శ్రీనివాస్ ఎఫ్ ఎస్ సి ఎస్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):





మర్రిగూడ మండల కేంద్రంలో శివన్నగూడ , కుద బాక్షి పల్లి,గ్రామాల్లో రైతులు పండించిన ధాన్యాలను ఎఫ్ ఎస్ సి ఎస్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే ప్రాధాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు ఎఫ్ ఎస్ సి ఎస్ కొనుగోలు సెంటర్ ను మర్రిగూడ మండల తహసిల్దార్ బక్క శ్రీనివాస్ ఎఫ్ ఎస్ సి ఎస్ శివన్నగూడ సొసైటీ చైర్మన్ బలెం నరసింహ, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,బ్లాక్ కాంగ్రెస్ ఎన్నమనేని రవీందర్రావు మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ గురువారం ఎఫ్ ఎస్ సి ఎస్ సెంటర్లు ప్రారంభోత్సవం చేశారు. వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులు పండించిన పంటను దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తాలూ, మట్టి, పెళ్ళల్ లేకుండా వడ్లను ఆరబెట్టుకొని కేంద్రానికి తీసుకొచ్చి ఏ గ్రేడ్ రకం 2320రూ:లు మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ మాజీ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ కుమార్ రెడ్డి,రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు గిరి ,ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్లు సూర్య నాయక్ ,పోవాకు నరసింహ ,మాతంగి నరసింహ ,దామర సత్తెమ్మ ,తోటకూరి ఎల్లయ్య ,మాజీ సర్పంచ్ చిట్యాల యాదగిరి రెడ్డి, ఎనమల్ల నరసింహ ,మాజీ ఎంపీటీసీ దాసరి గోపాల్ ,గ్రామ శాఖ అధ్యక్షులు ఊరి పక్కజంగయ్య, తుమ్మల వరప్రసాద్, ఏపీఎం వెంకటేష్,(ఏ ఈ ఓ), మండల నాయకులు మాతంగి నవీను ,పి అంజనేయులు ,మేతరి శంకర్ ,ఈ .సత్తయ్య ,బి .యాదయ్య మహేందర్ ,రామావత్ గణేష్ ,లక్ష్మయ్య ,జి శివ ,ఏర్పుల వెంకటేష్, గార వెంకటేష్ ,లింగం, గణేష్ గ్రామ నాయకులు ప్రజలు రైతులు పాల్గొన్నారు.



## బోలినేని మల్లయ్య గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 కొండమల్లేపల్లి.

బొలినేని రాజేష్ గారి తండ్రి బొలినేని మల్లయ్య గారు గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు హైద్రాబాద్ లోని ఇంజాపూర్ ఎస్వీఆర్ శ్రీరస్తు కన్వెన్షన్ హాల్ లో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని,బోలినేని మల్లయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్,రాజేష్ గారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన మందకృష్ణ మాదిగ.

ప్రజా గొంతుక ప్రతినిధి ,/ శాయంపేట ఏప్రిల్ 9 :


హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, ముఖ్య అతిథి గా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక చైతన్యం,బడుగు బలహీన వర్గాల నుంచి అగ్రవర్ణాల వరకు దేశంలో ప్రతి వర్గానికి చెందిన ప్రజలకు తన అక్షరంతో స్వేచ్ఛను కల్పించిన మహనీయులు తరతరాలుగా సమాజంలో పీడిత బాధిత ప్రజలకు అండగా నిలిచిన శక్తి, మన దేశంలో ప్రతి పౌరుడు ఈరోజు అనుభవిస్తున్న హక్కులు అంబేద్కర్ వల్లే అని అన్నారు బడుగు బలహీన వర్గాల కోసం అన్ని రకాల హక్కులను కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని, అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు మిట్టపల్లి సురేందర్,పసునూరి రవీందర్, మాజీ జెడ్పీటిసిలు బండి మొగిలి,వంగాల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్, గుర్రం రవీందర్, గోలి మహేందర్ రెడ్డి, సామల మధుసూదన్, అంబేద్కర్ విగ్రహ దాతలు పుచ్చ రాజమౌళి, మామిడి రవి, అంబేద్కర్ విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు,ఎమ్మార్పీఎస్ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాటలని నిలబెట్టుకోవాలి

లేకపోతే ఏప్రిల్ 19 తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తాము.... సి ఐ టి యు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా: ఏప్రిల్:10



ఏప్రిల్ 19వ తేదీ తర్వాత ఎప్పుడైనా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్లనున్నారని, ఈలోపు గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సి ఐ టి యు మండల కన్వీనర్ కోమాండ్ల గుర్వయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కూనపురి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిడమనూరు మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో రమేష్ కి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన కానుంచి అనేక పర్యాయాలు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశామని అయినా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోగా జటిలమవుతున్నాయని విధిలేని పరిస్థితిలో కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాలను సందర్శించి తమ వి న్యాయమైన కోరికలని మాకు ఓట్లేసి గెలిపిస్తే అధికారంలోకి రాగానే తమ సమస్యలు పరిష్కరించి అందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేడు మరిచిపోయారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని హార్వత కలిగిన బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని అన్నారు. పీఎం యోజన పోస్టల్ బీమా పథకాన్ని రెన్యువల్ చేయాలని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం మార్గంలో దశల వారి పోరాటాలలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే కలెక్టరేట్ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నెల గ్రామపంచాయతీతో సంబంధం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల మెడకు గుదిబండ లాగా ఉన్న జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ ద్వారా కార్మికులకు చెప్పులు, బట్టలు, నూనె, సబ్బులు, బెల్లం తదితరములు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీని అధికారులు నిర్లక్ష్యంతో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అమలు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రెమడాల రాములు, కోశాధికారి పూర విజయ్, చిత్రం శీను, వెంకటమ్మ, కత్తుల నాగరాజు, సైదమ్మ, మైసయ్య, నరసింహ, మేరమ్మ,సైదమ్మలి తదితరులు పాల్గొన్నారు

# సోలిడార్ తెలంగాణ విద్యార్థులకు అభినందనలు ఎస్సై ముత్యాల రామ్మూర్తి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎస్సై రామ్మూర్తి.ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 కొండమల్లేపల్లి.



సోలిడార్ తెలంగాణ భధిర పాఠశాల విద్యార్థులకు కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి అభినందనలు తెలియజేశారు. ఇటీవల కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడలలో సోలిడార్ తెలంగాణ పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా సోలిడార్ తెలంగాణ పాఠశాల నిర్వహకులు కొండమల్లేపల్లి లో 80 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభానికే పరిమితం కాకుండా విద్యార్థులతో కలిసి ర్యాలీలో పూర్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర బలం కన్నా బుద్ధిబలం గొప్పదని ఇట్టి విషయాన్ని గ్రహించి విద్యార్థులు క్రీడలలో రాణించడం అభినందనీయమన్నారు. ఇక ముందు ఇంకా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలన్నారు . ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులను ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, క్రాంతి కళాశాల ప్రిన్సిపాల్ దుండిగళ్ల అశోక్, సోలిడార్ తెలంగాణ పాఠశాల డైరెక్టర్ దార్ల భాస్కర్, నిర్వాహకులు సురేష్ కుమార్, ఏరుకొండ చంద్రయ్య, వినోద్, సైదా నాయక్, వెంకటమ్మ, సంపత్ ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి నెత్తిన బిజెపి పెట్రోల్. గ్యాస్ గుదిబండ గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరిట సామాన్యుడి నడ్డి విరుస్తున్న బిజెపి ప్రభుత్వం. పెంచిన పెట్రోలు.డీజిల్.వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా చమరు ధరలు తగ్గిన. దేశంలో పెరుగుతున్న పెట్రోల్.డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లు కాచుకొని బ్రతుకే పరిస్థితులు లేవని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో వంట గ్యాస్ ధర 130 శాతం. 51 శాతం పెట్రోల్ 74% డీజిల్ ధర పెరిగిందన్నారు పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్. పెట్రోల్. డీజిల్ ధరలను పెంచడం వలన పేద. మధ్యతరగతి ప్రజల పైన అధిక భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పెంచిన గ్యాస్. పెట్రోల్.డీజిల్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళన. పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా. నాయకులు బోయ యాదయ్య.భావండ్లపల్లి స్వామి. శ్రీను.మల్లేశా. పెంటయ్య.రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ పాదయాత్ర

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ%శీ% లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ ప్రజల తో కలిసి ప్రతిజ్ఞ చేసి నుండి గ్రామ వీధుల్లో పాదయాత్ర చేసి అయిలాపూర్ గ్రామం నుండి ధర్మారం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ చరిత్రను నవతరాలకు గుర్తు చేయడానికి జై బాపు కార్యక్రమం చేపట్టిందని, అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తుందని మండిపడ్డారు. పేద ప్రజలు అనుభవిస్తున్న ఫలాలన్నీ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివే అని పేర్కొన్నారు. అందుకే జై భీమ్ జై సంవిధాన్ పేరుతో అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దోడ రంజిత్ రెడ్డి , పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ఏలేటి పుల్లారెడ్డి, గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, చింతకుంట సంజీవ్ రెడ్డి, దోడ బాపురెడ్డి, శుభాష్ రెడ్డి, కరిపెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, మారంపెల్లి శంకర్, లింగంపెల్లి రాజం, మారంపెల్లి ముత్తయ్య, మారంపెల్లి అంజయ్య, మారంపెల్లి రాములు, కుంటాల ముత్తయ్య, లింగంపెల్లి అంజయ్య, మంచోడు రాజేందర్, వేల్పుల రాజు, వేల్పుల రణధీర్, రసూల్, ఎలైజర్, కుర్మ తిరుపతి పల్లపు అశోక్, తోట్ల మహేష్, అదీబ్, శివ, మధు, ముకేశ్, ఉపేందర్, అశోక్, ఆరిఫ్, కోరుట్ల మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,కాంగ్రెస్ కార్యకర్తలు ,మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హాలియా సెక్టార్ పరిధిలో పోషణ పక్వాడ షెడ్యూల్ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: ఏప్రిల్:10









హాలియా సెక్టార్ పరిధిలో పోషణ పక్వాడ షెడ్యూల్ కార్యక్రమం ప్రకారం హాలియ .1 ,అంగన్వాడి కేంద్రం లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా మెప్మా పీడీ కోటేశ్వరరావు సార్ మాట్లాడుతూ గర్భవతుల యొక్క మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి, పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ ప్రతి తల్లి తెలుసుకోవాలని అంగన్వాడి కేంద్రం లో పిల్లల యొక్క బరువు ఎత్తు నెలకు ఒకసారి తీయించుకొని వారియొక్క పెరుగుదల ఎలావుంటుందో తెలుసుకోవచ్చు , మిల్లెట్స్ పప్పు ధాన్యాలు క్రొవ్వు పదార్థాలు, సీజనల్ గా దొరికే అన్ని రకాల కూరగాయలు పండ్లు ఉపయోగించుకోవాలి, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని అలాగే పోషకాహారంతో పాటు పరిశుభ్రత ముఖ్యం శిశువులలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి చేతులు కడుక్కోవడం మరియు పరిశుభ్రత పై ,శుభ్రమైన త్రాగునీరు, తీసుకుంటే ఇన్ఫెక్షన్స్ బారిన పడకుండా ఉంటారని , కౌమార దశలో ఉన్న బాలికలు గర్భిణీ స్త్రీలు మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండడం కోసం అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి , హెచ్ బి టెస్టులు చేయడం జరిగింది, తదుపరి గర్భిణీకి సీమంతం చేయడం జరిగింది, అంగన్వాడీలో అందించే సేవలు ఉపయోగించుకోవాలని గర్భిణీ ,బాలింతలను,జీరో నుండి 5సంవత్సరాల పిల్లల తల్లులను కోరడం జరిగింది. తదుపరి ర్యాలీ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మెప్మా పిడి కోటేశ్వర్ మున్సిపల్ కమిషనర్ దుర్గారెడ్డి , డి ఎం సి శివాజీ, ఏ సి డి పి ఓ,సువర్ణ, సూపర్వైజర్, కే రమాదేవి, ఆర్ పి సుశీల, అంగన్వాడీ టీచర్ యం. రాజ్యలక్ష్మి, ఏ ఎన్ ఎం కళావతి,ఆశ, మెప్మా లీడర్స్ , గర్భిణీలు బాలింతలు, మహిళలు కిషోర బాలికలు, పాల్గొనడం జరిగింది.........



# మెట్ పల్లి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక..

-అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్,
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

గురువారం మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం జరిగింది. ఎలక్షన్ అధికారి తరి రాజశేఖర్ అధ్యక్షతన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు జరిగాయి ఫలితాల్లో భాగంగా అధ్యక్షులుగా మీర్జా అజిజుల్లా బేగ్ (తోఫిక్), ఉపాధ్యక్షులుగా సంగర్తి రవి, కార్యదర్శిగా ఎండి వాజిద్, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల నరేష్, క్యాషియర్ గా సయ్యద్ అబిద్, సలహాదారులుగా కాదాసు శ్రీనివాస్, ఎండి కాసిం, మరియు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు రక్తహీనత పరిశుభ్రతలపై అవగాహన

శిశువులకు ఇన్ఫెక్షన్ మరియు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకి కంటి పరీక్షలు
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 10









ఐసిడిఎస్ జగిత్యాల సిడిపిఓ మమతా మేడం ఆధ్వర్యంలో 10 ఏప్రిల్ 2025 గురువారం రోజున రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామం లో ప్రాథమిక పాఠశాల యందు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహిస్తూ సిడిపిఓ మమత మేడం మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు పిల్లలకు ఎనీ మియా గూర్చి మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భవతికి నార్మల్ గా12 గ్రాముల రక్తము ఉండాలని తెలిపినారు గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి రక్తం తక్కువ ఉన్నచో పుట్టబోయే బిడ్డకు బరువు తక్కువ పుట్టడం రక్తహీనతతో ఉండడం చాలా రకాలైన అనారోగ్యకరంగా ఉంటుంది కాబట్టి కచ్చితంగా ప్రతి గర్భిణీ తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలని అందులో భాగంగా ఆకు కూరలు ఎక్కువ మోతాదులో పప్పులు, మొలకెత్తిన ధాన్యాలు బెల్లం నువ్వులు పల్లీలు సీజనల్ లో దొరికే ప్రతి ఒక్క పండ్లను ఎక్కువ శాతం మరియు మాంసము తక్కువ మోతాదులో తీసుకోవాలని చేపలు గ్రుడ్డు ఎక్కువ మోతాదులో తినాలని మరియు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటికి డబ్బాలను పెట్టుకొని మూతలు పెట్టి జాగ్రత్తగా ఉండాలని అలా లేనిచో దోమలు ఈగలు వాటి వలన మలేరియా డెంగ్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మరియు ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడగడం అలవాటు చేసుకోవాలని తెలిపినారు మరియు ఆర్ బి ఎస్ కె ఆరోగ్య బృందం వారి ఆధ్వర్యంలో 120 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించినారు మరియు ఇందులో కంటి శుక్లాం కంటి ఉచ్చర్గం మొదలైన కంటి పరీక్షలు మరియు అవసరమైన పిల్లలను తదుపరి చికిత్సల కోసం ఉన్నత ఆరోగ్య కేంద్రానికి పంపించినారు రెండు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతినెల బరువులు పొడవులు చేయించుకుని వారి ఎదుగుదల ఉన్న విధానాన్ని తల్లిదండ్రులు గమనించుకుంటూ అంగన్వాడి టీచర్ ద్వారా గృహ సందర్శనలో సలహాలు సంప్రదింపులు ఇస్తున్నారు ఇందులో భాగంగా గర్భిణీకి సీమంతం ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఆర్ బి ఎస్ కె బృందం డాక్టర్ నరేందర్ డాక్టర్ రేవతి ఫార్మాసిటీ గౌతమి సిడిపిఓ మమత సూపర్వైజర్ పద్మావతి ఏఎన్ఎం జలజ అంగన్వాడీ టీచర్లు జమున రమాదేవి నిషిత ఆశాలు లత మమత లావణ్య ఆయాలు లక్ష్మీ పల్లవి లక్ష్మి పిల్లలు గర్భిణీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది

# రామన్నపేట మండల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 30 కోట్లు మంజూరు చేయాలి

కామ్రేడ్ రెబ్బసు రాములు సిపిఐ జిల్లా నాయకులు రామన్నపేట యాదాద్రి జిల్లా తెలంగాణ ఉద్యమకారులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




రామన్నపేట నియోజకవర్గం రద్దు అయిన నుండి అభివృద్ధి చెందడంలో ఆమడ దూరంగా ఉన్నది.రామన్నపేట మండలంలోని గ్రామాలలో రోడ్లు సరిగా లేక కొన్ని గ్రామాలకు సిసి రోడ్లు కూడా లేక ఉన్న సిసి రోడ్లు శిథిల వ్యవస్థ గా మారినాయి మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లాలన్న గ్రామాలలో ఉన్న ప్రజలు విద్యార్థులు రామన్నపేట మండల కేంద్రానికి రావాలన్న విద్యార్థులు పరీక్షలు రాయాలన్నా బస్సు సౌకర్యం లేదు విద్యార్థులు గాని ప్రజలు గాని ప్రైవేటు వాహనాలను తీసుకొని రావడం జరుగుతుంది గ్రామాలలో మంచినీటి ట్యాంకులు శిథిల వ్యవస్తంగా మారినవి ఇట్టి పరిస్థితుల్లో మండల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 30 కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ జిల్లా నాయకులు రెబ్బసు రాములు ప్రభుత్వాన్ని కోరారు గ్రామాలలో ఎండాకాలం తీవ్రంగా ఉన్న చేత భూగర్భ జలాలు అడుగంటి పోయాయి మూసి కాలువల నీరు తగ్గిపోయింది గతంలో నిర్మించిన మంచినీళ్లు ట్యాంకులు మూసి కాలువల కలవర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి పంట పొలాలు ఎండుతున్న తరుణంలో రైతులు ప్రైవేట్ నీళ్ల ట్యాంకుల ద్వారా పంట పొలాలకు అందిస్తున్నారు రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు రోడ్డు వెడల్పు లేక ఎన్నారం నుండి బాచుపల్ల సూరారం తుర్కపల్లి అమ్మనవోలు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు నిధులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే నిధులు కేటాయించి ఎన్నారం వరకు తుర్కపల్లి అమ్మనుబోలు వరకు రోడ్డు అభివృద్ధి చేయాలని సూరారం గ్రామ పరిధిలో బాచుపుల తుర్కపల్లి కలిపి సూరారంలో పల్లె దాబాఖానా ఏర్పాటు చేయాలని అదేవిధంగా మండలంలో మారుమూల గ్రామాలైన నిదాన పెల్లి లక్ష్మాపురం సర్నేనిగూడెం ఉత్తర గ్రామాలలో పల్లె ధాబాకానులు ఏర్పాటు చేయాలి గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న గ్రామాలలో అభివృద్ధి లేదు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాలే గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు తన సొంత నిధులతో కొన్ని కొన్ని అభివృద్ధి చేసిన వారికి ఇప్పటివరకు నిధులు రాక అనేక మంది కుటుంబాలు వీధిన పడ్డారు ఈ రామన్నపేట నియోజకవర్గం ఏర్పడిన నాటీ నుండి కమ్యూనిస్టు యోధులు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి కాశీరాం కొమ్ము పాపయ్య గుర్రం యాదగిరి రెడ్డి పురుషోత్తం రెడ్డి ఈ రామన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దవాఖానగా ఇప్పటివరకు కొనసాగుతుంది ఈ దావాఖాలను వంద పడకల దావకాన కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ సోదర వామపక్ష పార్టీ అయిన సిపిఎం తో కలిసి అనేక పోరాటాలు సాగించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు గతంలో సిపిఐ ఎమ్మెల్యేగా ఉన్న గుర్రం యాదగిరి రెడ్డి పరిధిలో ఈ మండల కేంద్రంలో ఒక డిగ్రీ కళాశాల కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక భవనం కావాలని నియోజకవర్గం పరిధిలో మండలాల యువకులకు ఉపాధి కోసం రామన్నపేటలో ఒక ఇండస్ట్రియల్ ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ అనేక పోరాటాలు చేసి ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి ద్వారా అప్పటి ముఖ్యమంత్రులు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి కి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇండస్ట్రియల్ మంజూరు చేపించి శంకుస్థాపన చేసినారు డిగ్రీ కళాశాల మాత్రమే కొనసాగుతుంది కంపెనీ శిలాఫలకం మట్టిలో కలిసిపోయింది తదుపరి భువనగిరి రోడ్డులో రామన్నపేట చెరువులో ప్రభుత్వ జూనియర్ కళాశాల కావాలని యువకులకు విద్యార్థులకు క్రీడా ప్రాంగణం కావాలని ఇక్కడ ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని పోరాటం చేసి జూనియర్ కళాశాలకు మినీ స్టేడియానికి ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసినారు కానీ అది అనివార్య కారణాల వల్ల ఆగిపోయింది అందుకు ఇప్పటి ఈ ప్రాంత ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మినీ స్టేడియానికి ఇక్కడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ ప్రాంత ఎమ్మెల్యే ని కోరుతున్నాం మరొక దిక్కు ధర్మారెడ్డి పిల్లాయి పెల్లి కాలువ ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసిన కానీ డబ్బులు విడుదల కాకపోవడం మరి ఈ ప్రాంత రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారు అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రామన్నపేట మండలం ఆధ్వర్యంలో అతి త్వరలో మండల నాయకత్వం గ్రామ గ్రామాన వెళ్లి క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రేషన్ కార్డులు రాజీవ్ వికాసం పథకం ద్వారా తక్షణమే నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టులు నిర్మించాలని ఇలాంటి సమస్యలపై సిపిఐ మండల కమిటీ విధివిధాలను అతి త్వరలో పార్టీ ఎజెండా ద్వారా ఎమ్మెల్యే వీరేశం కి దృష్టికి సిపిఐ పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ మండల అభివృద్ధి అయ్యేంతవరకు ప్రజల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం సాగిస్తాం సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు చేయడానికి అయినా సిపిఐ పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది అందుకు ఎమ్మెల్యే వారి చరవతో ఈ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ రెబ్బస్ రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి.


సిపిఎం పార్టీ డిమాండ్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్10( ప్రజా గొంతుక ):



కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైన గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహా రించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం ధరూర్ మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే ఏ దేశంలోనైనా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ భారతదేశంలో భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగితే ప్రజల ఆదాయం దాని ద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని అంతిమంగా వస్తు సేవలకు గిరాకీలు పడిపోయి వస్తు సేవలను ఎవరు కొనుగోలు చేయరని చివరకు ఆర్థిక మాంద్యం తాండవిస్తుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల ఉపాధిని ఆదాయాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ఇష్టా రీతిలో గ్యాస్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతే వృద్ధిరేటు ఎలా సాధ్యమని ప్రశ్నించారు. లబ్ధిదారుల ఖాతాలో వేసే గ్యాస్ సబ్సిడీని కూడా పూర్తిగా తగ్గించారని, ప్రజలు ఐక్యంగా ఉద్యమించకపోతే సబ్సిడీని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు ఇప్పటికే ధరూరు మండలంలోని ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రం నుండి గ్రామాలకు గ్యాస్ ను సరఫరా చేస్తే కనీసం సిలిండర్ పై అదనంగా 100 రూపాయలు వసూలు చేస్తున్నారని ఇంకా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజలు ఏ విధంగా గ్యాస్ ను కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు పెరిగిన గ్యాస్ ధర వల్ల జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలపై సంవత్సరా నికి అదనంగా సుమారు గా 18684000 భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ధరూర్ మండల సిపిఎం నాయకులు దేవదాస్,మేకల నరసింహులు, మోష రాముడు,ప్రవీణ్ నరసింహ వినయ్ ఆంజనేయులు తిమ్మప్ప తదితరులుపాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయం కు పలు సమస్యలపై వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి మణుగూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పలు సమస్యలను ఎమ్మెల్యే కి విన్నపించుకున్నారు 21/06/2021 నుండి పెరిగిన జీతాలకు సంబంధించి 32 నెలల ఏరియర్స్ 02/2024 వరకు చెల్లించాలని మున్సిపల్ పరిశుద్ధ కార్మికులు మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,పరిశుద్ధ కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, పెండింగ్ లో ఉన్న పి.ఫ్ చెల్లించాలని,ఇలా అనేక డిమాండ్లపై పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రాన్ని అందజేసిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ %ఽ% ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు నాయకులు మరియు మున్సిపాలిటీ కార్మికులు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు,సిఐటియు నాయకులు, కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే భావి తరాలకు బంగారు బాట.బి.వి.ఎస్.ఎల్

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల,విద్యతోనే భవిష్యత్ తరాలకు బంగారుబాట పడుతుందని వనవాసీ కల్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు.చర్లకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు తన తండ్రి గాదంశెట్టి బాల నర్సింహం వర్దంతి సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు వితరణ అందచేసారు. గురువారం స్దానిక కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, విద్యార్ధులకు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పేద విద్యార్దుల చదువులను దాతలు చేస్తున్న సహకారం మరువ లేనిదని అన్నారు. వనవాసీ విద్యార్ది నిలయాలకు ప్రభుత్వం, కార్పోరేట్ శక్తుల నుండి భారీగా విరాళాలు రావని, ఒకవేళ అటువంటి వారు ఇచ్చినా సంస్ద తీసుకోదని వెల్లడించారు. కేవలం స్దానికంగా గల దాతల సహకారంతోనే సంస్ద నిర్వహణకు ఉపయోగిస్తామని స్పష్టం చేసారు. చర్ల మండల ప్రజలు ఎంతో దాణగుణం ఉన్న వారని ప్రశంసించారు. విద్యార్దుల ఉన్నతిలో స్దానిక దాతలు సహకారం అందించడం అబినందనీయమన్నారు. గాదంశెట్టి కుటుంబం సంస్దకు ఎంతగానో సహకరిస్తోందని సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్దులు సైతం దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదవి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఒక్క తరం చదివి ఉద్యోగంలో స్దిర పడితే భావి తరాలు సైతం ఉన్నతులుగా ఉంటారని పేర్కొన్నారు.అందుకే ప్రతి విద్యార్ది కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్దులకు వితరణ అందించిన గాదంశెట్టి నర్సింహారావు కుటుంబానికి నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ,సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్,నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.



# మైనారిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

భారతదేశ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రార్థన బిషప్ దుర్గం ప్రభాకర్

పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 10)సూర్యాపేట:

మైనారిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని తెలంగాణా, ఆంధ్ర, రాష్ట్రాల సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ అన్నారు.జిల్లా కేంద్రం లోని శాంతి నగర్ బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పాస్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనారిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలనీ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు . అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ భారతదేశం అభివృద్ధి కోరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్ నగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ ఉటుకూరి రాజు,పాస్టర్ సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్,పాస్టర్ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యల్క ప్రభాకర్, బోడ లూకా, డి. జాన్ ప్రకాష్, చింత మనిషే, పి. వి. బోయాజ్, పాస్టర్ కొండేటి లాజర్, యం. రూబెన్ తదితరులు పాల్గొన్నారు

# రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

100కిలోల తలంబ్రాలను ప్రకటించిన భద్రాచల దేవస్థానం

కోటి తలంబ్రాల దీక్షలో గ్రామ, గ్రామాన ఉప్పొంగిన రామభక్తి



భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సేవను గుర్తించి మూడోసారి అప్పగించిన కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం 45రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా నిర్వహించి భద్రాచల సీతారాముల కల్యాణనికీ 250కిలోల గోటి తలంబ్రాలు అందించారు.సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను 100కిలోలు రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం ఆహ్వానం పంపిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు గారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ముత్యాల తలంబ్రాలను తీసుకొచ్చి కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న వేలాది భక్తులకు అందిస్తానని తెలిపారు.

# - బీ.ఆర్.యస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.

- ఆరు గ్యారెంటీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విపలం అయింది- హస్తం పాలనలో చితికి పోతున్న యావత్ తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు
- కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

బోనకల్ మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం లో మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ విత్తనభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర రావు.ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. గురువారం నాడు బొనకల్ మండల పార్టీ ఆద్వర్యంలో రావినూతల గ్రామంలో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విపలం అయిందని ఆయన పేర్కొన్నారు. హస్తం పాలనలో చితికి పోతున్న తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకం మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు బరోసా విషయం లో మాయ మాటలు చెపుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. 27వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, రావినూతల మాజీ సర్పంచ్ ఉపేంద్ర మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో దేశినేనిపాలెం గ్రామ వాస్తవ్యులు సోమ రవికాంత్ పావని మరియు వారి కుమార్తె షామినిదేవి యేసు క్రీస్తు యొక్క పవిత్ర దినములు శ్రమ దినములు తపస్సు కాలంలో భాగంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికీ పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన రవికాంత్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు దేవుడు వారిని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ రవికాంత్ పావని షామినిదేవి పాల్గొన్నారు.

# రైల్వే గోడ నిర్మాణం ఆపివేయాలి

సిపిఎం మధిర మున్సిపాలిటీ...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ వైపు నుండి తెలంగాణ తల్లి విగ్రహం వైపు ప్రయాణికులు వెళ్ళుటకు ఉన్న అవకాశాలను మూసివేస్తూ గోడ నిర్మించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చాలా కాలంగా డిమాండ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు ఫ్లై ఓవర్ రిపేర్లు పూర్తికాకుండానే నడక మార్గాన్ని పూర్తిగా మూసివేయడం తీవ్ర అసౌకర్యాన్ని నష్టాన్ని మధిర పట్టణ ప్రజలకు మిగిల్చనుంది.మధిర పట్టణ అభివృద్ధి పిచ్చివాడి చేతిలో రాయిగా మారిందని దానిని సరి చేసుకోవాల్సిన బాధ్యత మధిర పట్టణ ప్రజలదేనని అది పోరాటాల ద్వారానే సాధ్యమవుతుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అన్నారు.ఇప్పటికే మధిర పట్టణంలో సరైన రోడ్డు అవకాశాలు లేవు మధిర మెయిన్ రోడ్ లో కొనుగోలు అమ్మకాలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. చాలాకాలంగా మెయిన్ రోడ్ వ్యాపారస్తులు జీరో బిజినెస్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి సమయంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే ఈ గోడ నిర్మాణం వినియోగదారులను వ్యాపారస్తులను మరింత ఇబ్బందులకు గురిచేస్తుంది. అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి. ఫ్లై ఓవర్ పై రిపేర్లు నెలల తరబడి కాకుండా వేగంగా పూర్తి చేయాలి.ఈ సమస్యలపై పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు స్పందించాలాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వడ్రానపు మధు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# జీతం కోసం సూర్యాపేట లో ప్రైవేటు పాఠశాల టీచర్ ధర్నా

పాఠశాల వద్ద బైఠాయించిన ఉపాధ్యాయుడు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 10)సూర్యాపేట:

తాను చదువు చెప్పే పాఠశాల ముందు పిల్లలు చూస్తూ ఉండగా ఓ ఉపాధ్యాయుడు జీతం కోసం బైఠాయించడంతో పలువురికి కన్నీరు తెప్పించింది. పాఠశాలలో గత రెండు నెలలుగా జీతం అందకపోవడంతో ప్రైవేట్ టీచర్ ధర్నా చేసి నిరసన వ్యక్తం చేసిన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎల్ కే స్కూల్ లో పోలుమల్లకి చెందిన నల్ల ఆదిరెడ్డి ఇంగ్లీష్ బోధించేందుకు జూన్లో జాయిన్ అయ్యాడు. అప్పటినుండి అడపాదడపగా జీతం ఇస్తుండగా ఆదిరెడ్డికి కుటుంబం గడవడానికి ఇబ్బంది కరంగా తయారైంది. దీంతో ఆయన మార్చి 24న స్కూల్ కి వెళ్లడం మానేసి జీవనోపాధి కోసం కూలి పనికి,సుతారి పనికి వెళ్తున్నట్లు ఆయన వాపోయాడు. ఫిబ్రవరి,మార్చి 24 వరకు సుమారు 18వేలు జీతం రావాలని పాఠశాలకు రావడంతో మేనేజ్మెంట్ అందుబాటులో లేకపోవడంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. పూట గడవని పరిస్థితి ఉందని ఎంత బ్రతిమలాడినా ఈనెల 17న మొత్తం జీతం ఇస్తానని మేనేజ్మెంట్ పేర్కొన్నదని ఆదిరెడ్డి తెలిపారు. అధికారులు పట్టించుకొని జీతం ఇప్పించాలని కోరుతున్నాడు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి చేసిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 10 ఏప్రిల్ 2025.



చెన్నారావుపేట మండలం, ఝల్లి గ్రామ%శీ%- బోడతండా కి చెందిన బోడ మోహన్ అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు.ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 40వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి సహకారంతో, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్,చిలుపూరి వీరాస్వామి,జరుపుల ప్రవీణ్,జక్క రవి,అంబాల రంజిత్ కూమార్,బోడ కిషన్,జరుపుల సక్రు, బండి అశోక్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.



# చిలువేరురోశయ్య దశదినకర్మకు హాజరైనకాంగ్రెస్‌పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరుపేట గ్రామ వాస్తవ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య తండ్రి చిలువేరు రోశయ్య దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర%శీ% శెట్టి కిషోర్ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి శివాలయం మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యం బాబు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సైద ల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు నెల్లూరు రవి మాదాల రామారావు పుటుంభాక కృష్ణ ప్రసాద్ చేబ్రోలు కృష్ణ పుట్ట పుల్లారావు అబ్రహం చిట్టిల కృష్ణారావు పోచేపల్లి శంకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఏకేఆర్ హాస్పిటల్ లో విజయవంతమైన వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలోని ఏకేఆర్(కొండల్ రావు) మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నిర్వహించిన ఎముకలు కీళ్లవ్యాధుల ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. విజయవాడకు చెందిన స్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత ప్రముఖ ఆర్థోపెడిషియన్ డా. అవినాష్ ( ఏంఎస్ ఆర్థో) నేతృత్వంలో శిబిరానికి వచ్చిన సుమారు 120 మందికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. కీళ్ల,కండరాల వ్యాధులు మెడ నొప్పి మోకాల నొప్పి వెన్నుపూస వ్యాధులు కీళ్ల మార్పిడి మొదలైన వ్యాధులకు సంబంధించిన మధ్య వయస్కులు వృద్ధులు మహిళలు శిబిరానికి రాగా వారిని పరీక్షించి ఉచితంగా అవసరమైన రక్త పరీక్షలు చేసి ఎక్రే లను తీశారు. శిబిరానికి వచ్చిన వారికి తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏకేఆర్ ఆస్పత్రి అధినేత డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తమ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చడం జరిగిందని త్వరలోనే ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సేవా దృక్పథంతో ప్రజలకు వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆసుపత్రి లో ఉచిత వైద్య వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఈ శిబిరంలో తమ వంతు సేవలను అందించే అవకాశం కల్పించడం గర్వంగా ఉందని స్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్ అన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అవినాష్(ఎమ్మెస్ అర్థో) డాక్టర్ జాఫర్(ఆర్థో) సంపత్ కుమార్ (ఎం ఎస్) పిఆర్వోలు రాజరత్నం రషీద్ సుధాకర్ చావా వేణు ఏ కే ఆర్ హాస్పిటల్ డా. శ్రీలేఖ (ఫిజియోథెరపిస్ట్) సిబ్బంది పాల్గొన్నారు.








# వలిగొండ అంగన్వాడి- 2 లో పోషణ పక్వాడ కార్యక్రమం

వలిగొండ ఏప్రిల్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి



గర్భిణిలకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోద ధనమ్మ అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2లోఅంగన్వాడీ టీచర్ గునుగుంట్ల బాల విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీ తాను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయస్సు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణిలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోషణ పంచ సూత్రాలు హ్యాండ్ వాష్, శానిటేషన్, డయేరియా, రక్తహీనత వెయ్యి రోజులు యోగ యొక్క ప్రాముఖ్యత కౌమారదశ,ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం, రక్తహీనత పెరుగుదల, పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత, తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు, సజ్జలు, సాధులు, కొర్రలు, జొన్నలు, కరివేపాకు, చిరుధాన్యాల పైన అవగాహన కల్పించారు. రోజు ఆహారంలో వీటిని తీసుకోవాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా షహీన్, తల్లులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం "నూతన ఏకగ్రీవ కమిటీ ఎన్నిక"

అంబేద్కర్ ఆశయాలను భావజాలాలను ముందుకు తీసుకెళ్దాం బండౌతాపురం అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు మరుపట్ల వేణు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడిగా మరుపట్ల వేణు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ....నూతన కమిటీ ఎన్నికకు సహకరించి నాపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను గ్రామ యువతకి గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను భావజాలాలను ముందుకు తీసుకెళ్తానని యువత అన్ని రంగాలలో రాణించాలని,గ్రామ అభివృద్ధిలో యువత ముందుండి ఐక్యమత్యంతో ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మరుపట్ల సునీల్,ప్రధాన కార్యదర్శి మారపల్లి వంశీ,మరుపట్ల క్రాంతి కుమార్,కన్వీనర్ మరుపట్ల ఏలియా,కార్యదర్శి మరుపట్ల నవీన్,మరుపట్ల అశోక్,ట్రెజరర్ మంద నవీన్ లు నూతన కమిటీలో బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

# పోషణ భక్షము మహోత్సవ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//



స్థానిక నర్మెట అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ మహిళలకు బాలింత మహిళలకు పరిశుభ్రత , మరియు పోషకాహారం గురించి వివరించడం జరిగింది. అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు 6 నెలల తర్వాత పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పెట్టాలని సూచించారు ముఖ్యంగా బాలింత తల్లులు చేతులు శు భ్రంగా కడుక్కొని పిల్లలకు పోషణ చేయాలని వివరించారు. ఈ పోషణ కార్యక్రమం ఏప్రిల్ 8 నుండి 22 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్మెట %ఖుష్% సృజన, శోభా దేవి, స్వరూపారాణి, విజయలక్ష్మి, సి ఏ రజిత మరియు మహిళా గ్రూప్ సభ్యులు ఏఎన్ఎం కరుణ ఆశ వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ యొక్క వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



దివి సోమవారం14/04/2025 నాడు వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ లో ఆవిష్కరించనున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి అటవీ,పర్యావరణ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మాజీ శాసనమండలి సభ్యులు కొండా మురళీధర్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి విగ్రహావిష్కరణ చేయనున్న విషయం తెలిసిందే.కాగా ఈరోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తమ నివాసంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు చేతుల మీదుగా కార్యక్రమం యొక్క వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండా యువసేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు రేణుకుంట్ల శివ,35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపెల్లి శ్రీనివాస్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల దాడులు

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పట్టించిన యూపీఐ పేమెంట్స్ఏసీబీ అదుపులో భద్రాచలం సీఐ!భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంఏసీబీ అధికారుల అదుపులో భద్రాచలం సర్కిల్ ఇన్ స్పెక్టర్ బర్పటి రమేష్.గ్రావెల్ తోలకాల కోసం 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన సీఐ బర్పటి రమేష్.ఇరవైవేలకు కుదిరిన ఒప్పందం.గన్ మెన్ రామారావు ద్వారా మూడో వ్యక్తికి ఫోన్ పే ద్వారా లంచం జమ చేసిన బాధితుడు.పోలీసుల రికార్డింగ్స్ జమ చేసిన లంచం వివరాలను ఆధారాలతో సహా ఏసీబీ ఖమ్మం అధికారులకు అందించిన ఫిర్యాధుదారుడు.లంచం ఇస్తేనే గ్రావెల్ తోలాలంటూ లేకుంటే తోలు తీస్తానంటూ బాధితుడికి సీఐ బెదిరింపులు.సీఐ బర్పటి రమేష్ పై మొదటి నుంచి అవినీతి అభియోగాలు.గత ప్రభుత్వ హయాంలో భారీగా అక్రమాలకు పాల్పడి ఆస్తులు కూడబెట్టినట్లు సీఐ బర్పటి రమేష్ పై ఆరోపణలు.భద్రాచలం పోలీస్ స్టేషన్లోనే సీఐ బర్పటి రమేష్, గన్ మెన్ రామారావును విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ రమేష్.కొద్ది నెలల క్రితం లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీకి పట్టుబడిన భద్రాచలం ఎస్సై శ్రీనివాస్,కానిస్టేబుల్ శంకర్.ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ శాఖలోనే ఏడాది వ్యవధిలో ఒక సీఐ సహా ఇద్దరు ఎస్సైలు , ఓ హెడ్ కానిస్టేబుల్ , ఇద్దరు కానిస్టేబుల్లను అదుపులోకి తీసుకున్న ఏసీబీ.గన్ మెన్లను, డ్రైవర్లను, ప్రైవేటు వ్యక్తులను మధ్యవర్తులుగా మార్చుకుని అందినకాడికి లంచం దండుకుంటున్న కొందరు పోలీసులు.

Anti Corruption Bureau

# పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ఉదయ అన్నారు గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు గర్భిణీలు రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని తీసుకోవాలన్నారు కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సరళ సూపర్వైజర్లు సువర్ణ ప్రమీల మెడికల్ అధికారి భవాని చక్రవర్తి సైదులు యాదయ్య అంగన్వాడి టీచర్లు సురేఖ మంగమ్మ సోని తదితరులు పాల్గొన్నారు

# బిడ్డ మీద తండ్రి కి ఎంత ప్రేమ...

హెూండా షోరూం నుండి కొత్త స్కూటీ, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ చిన్ననాటి మిత్రుడు శ్యామ్ రాజు బిడ్డ మీద ప్రేమతో హెూండా షోరూం నందు హెూండా స్కూటీని తీసుకోవడం జరిగింది. మునపటికి పెద్ద మనుషులు చెప్పిన సామెత, కొడుకు మీద ప్రేమ తల్లి కి ఉంటుంది అన్నారు. బిడ్డ మీద ప్రేమ తండ్రి కి ఉంటుంది అన్నారు. ఈ సంఘటననేడు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా గొంతుక న్యూస్ వెలుగు చూసింది.

# హెూమియోపతి వైద్యం ఒక జీవన విధానం

డాక్టర్ చినుకని శివప్రసాద్ తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రాష్ట్రంలో హెూమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హెూమియో దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ప్రపంచ హెూమ దినోత్సవం యొక్క ఇతివృత్తం అధ్యాయం, అధ్యాపన, అనుసంధానం అంటే విద్యా,సాధన,పరిశోధన అని అన్నారు. హెూమియోపతి చికిత్స అత్యున్నత ఆదర్శమని తెలిపారు. ఆరోగ్యాన్ని వేగంగా సున్నితంగా శాశ్వతంగా పునరుద్ధించడానికి హెూమియోపతి అనేది కేవలం వైద్య వ్యవస్థ మాత్రమే కాదు అది ఒక జీవన విధానం అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4కోట్ల ప్రజలకు చేరువయ్యే దిశగా హెూమియోపతి వైద్యులు పనిచేయాలనీ, ఇటువంటి వైద్యం పైన తెలంగాణ ప్రభుత్వం దృష్టిసరించి ప్రతి పీహెచ్సి సెంటర్ హెూమియో విభాగన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

# గొల్లపల్లి స్కూల్లో..ప్రధానోపాధ్యాయుల ఇష్టారాజ్యం

– పిల్లలు చదువుకునే.. రూమ్ లో బైక్ పార్కింగ్ చేసిన మోహన్ నాయక్ – స్కూల్ చైర్మన్. మల్లెల.మధు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఇష్టరాజ్యంగా. వ్యవరిస్తున్న ప్రధానోపాధ్యాయులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలల్లో... ఇష్టారాజ్యంగా వివరిస్తున్న ప్రధానోపాధ్యాయులు మోహన్ నాయక్, పిల్లలు చదువుకునే రూమ్ లో బైక్ పార్క్ చేస్తున్న వైన్యం... స్కూల్ చైర్మన్ అయినటువంటి... మల్లెల మధు రెండుసార్లు చెప్పినప్పటికీ.. ఇష్టారాజ్యంగా వివరిస్తున్న.. మోహన్ నాయక్.. స్కూల్ చైర్మన్ మల్లెల మధు మాట్లాడుతూ... ఇప్పటికీ రెండుసార్లు చెప్పినప్పటికీ ప్రధానోపాధ్యాయులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు.. పిల్లలు చదువుకునే రూమ్ లో బైక్ పార్క్ చేయొద్దని ఇప్పటికీ రెండుసార్లు చెప్పడం జరిగింది అయినప్పటికీ వినకుండా క్లాస్ రూమ్ లో బ్యాగ్స్ ఉన్నా కూడా. బైక్ పార్క్ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులైనటువంటి. మోహన్ నాయక్ పై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా.. కోరుతున్నాము

# ప్రభుత్వ కళాకారుల ఆట పాట...

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్10( ప్రజా గొంతుక ):



గద్వాల జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర ఛైర్పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ఆదేశాలు మేరకు అలంపూర్ మండలంలో కళాకారుల అవగాహనా కార్యక్రమలుఎండలు మండుతున్నాయినీ ప్రజలు జాగ్రత్త గా ఉండాలని మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలపై కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.గురువారం జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ కుమార్ సారథ్యంలో డి పి ఆర్ ఓ ఆరిఫుద్దిన్ అధ్యర్యంలో గద్వాల మండలం పూడూర్ ఎరవల్లి గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో ప్రజలు ఎండ తీవ్రత లో జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని, ప్రజలకు ఆట పాటలతో వివరించడం జరిగింది. ఆహ్లాదకరమైన గాలి కొరకు చెట్ల కింద ఉండవచ్చుని, ఫ్రిడ్జినీరు కాకుండా కుండలో నీరు త్రాగాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు,కళాకారులు రమాదేవి, హజరత్, కేశవులు.హజరత్ కృష్ణలు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి. సిపిఎం డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్ డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా గురువారం రోజున కోరుట్ల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా నందు గ్యాస్ సిలిండర్ లతో మరియు వంట పోయి తో నిరసన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు, ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు, పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు, ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్.మహిపాల్ నాయక్, నాయకులు కుంచం శంకర్ , ఎం.ఏ ఇబ్రహీం, రజియా సుల్తానా, బాబురావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు..

# జై బాపు జై భీమ్ జైసంవిధాన్

గాంధీజీ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తాం– కాంగ్రెస్ శ్రేణులు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉవ్వెత్తున్న ఉద్యమం కొనసాగుతుంది.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ, కందుకూరు, మహేశ్వరం మండలాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయి.జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నియోజకవర్గ ఇన్చార్జి వినోద్ , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి– ఆదేశాలతో ఊరురా పాదయాత్ర చేశారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన బాపూజీ స్ఫూర్తిగా... రాజ్యాంగ నిర్మాత భీమ్ రావ్ అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతూ నేటి బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమంతో మోడీ, అమిత్ షా గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేతలు అన్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ రక్షణ ప్రతిజ్ఞ చేసి గడప గడపకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి కాంగ్రెస్ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

ఏప్రిల్ 12న పుట్టపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ.

మండల దళిత సంఘం అధ్యక్షులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల దళిత సంఘం ఆధ్వర్యంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,బిజెపి జాతీయ నాయకులు కరణం ప్రహలద్ రావు,డిసిసి ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి,శేరి రాంరెడ్డి,సుంకి రెడ్డి ప్రకాష్ రెడ్డి, స్థానిక తాసిల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ లను ఏప్రిల్ 12న శనివారం పుట్టపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మండల దళిత సంఘం అధ్యక్షులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య, మండల సంఘం ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు స్వయంగా వెళ్లి విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంచెంద్రయ్య,హరినాథ్ రెడ్డి, మూడవత్ రవీందర్ నాయక్,గోవర్ధన్ రెడ్డి,పుట్టపాడు గ్రామ అధ్యక్షులు రాము,ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,నాగని ఎల్లయ్య,గ్రామ అధ్యక్షులు కర్రే నరసింహులు,జెట్టిగల్ల వెంకటయ్య,వెంకటయ్య,భీమ్ సేన్,యాదయ్య,వెంకట్,కొడుదుటి బాను,మోర వెంకటేష్,కృష్ణయ్య,యానగుందే కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ 27న, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే %ఎతీం% భారీ బహిరంగ సభను,విజయవంతం చేయాలని మునుగోడు ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %ఎతీం% పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంలో పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల నుండి ప్రజలను మోసాలకు గురిచేస్తూ ఏ సంక్షేమ కార్యక్రమం పూర్తి చేయకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో వీటిని అన్నింటిని క్రో డి క రించి కాంగ్రెస్ పార్టీ సింహగర్జన పూరించే విధంగా భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 27న జరిగే ఈ బహిరంగ సభకు అన్ని మండలాల నుండి అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా కంకణ బద్ధులై ప్రతి ఒక్కరు సభకు తీసుకువచ్చే బాధ్యత కార్యకర్తల దేనని సూచించారు. ఈ కార్యక్రమంలో %ఎతీం% పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి, మండల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ సర్కార్

దూడల బిక్షం గౌడ్ బిజెపి మునుగోడు కన్వీనర్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దరఖాస్తుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కిందని పేద ప్రజలు ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 4000 పింఛన్ కోసం ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తారని చెప్పి ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు.కానీ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలం అయిందని బిజెపి మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగౌని శంకర్ అన్నారు.రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్,నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం,కట్ట కృష్ణ , వనం ధనంజయ,గోషిక పురుషోత్తం,బడుగు కృష్ణ, తడక సురేఖ,గోషిక నీరజ, గోషిక భావనాఋషి గోషిక ధనుంజయ,చింతకింది సంపత్,మారగోని గణేష్, పాశం భరత్,పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య ఆధ్వర్యంలో.. ప్రారంభం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో.... మాజీ సర్పంచ్ కళావతి కిష్టయ్య ఆధ్వర్యంలో.... చలివేంద్రం ప్రారంభించడం జరిగింది ఎండలు ఎక్కువగా.. ఉండడం గమనించిన మాజీ సర్పంచ్ గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.... ఉండాలని చలివేంద్రం ఏర్పాటు చేశానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో.... కర్రే రాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, షేక్ ఉస్మాన్ మాజీ ఉపసర్పంచ్, స్కూల్ టీచర్ నిరంజన్, అంగన్వాడీ టీచర్ కవిత,నందుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## అమీర్‌పెట్ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీపాదయాత్ర

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్‌పెట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య నేతృత్వంలో నిర్వహించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు జంగారెడ్డి,ఆవుల యాదయ్య, కాకిశ్వర్,మహేశ్వరం మండలానికి చెందిన అనేకమంది నాయకులు పాల్గొన్నారు. అలాగే మండల మరియు గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,జడ్పిటిసి సభ్యులు ఈ పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యారు.ఈ పాదయాత్రలో గ్రామస్తులతో కాంగ్రెస్ నాయకులు సమావేశమై ప్రజల సమస్యలను తెలుసుకుని,పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు పరిచయం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ఉన్నత వర్గాలే కాకుండా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు కూడా సన్న బియ్యం అన్నం తినాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెల్ల రేషన్ కార్డుదారులందరు లబ్ధి పొందేలా ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రవేశ పెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణి పథకంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 23,వ, వార్డు హనుమాన్ నగర్ బిజెపి వార్డు ఇంచార్జ్ చెట్టిపెల్లి ఓంప్రకాష్ మమత ఆధ్వర్యంలో గురువారం స్థానిక రేషన్ షాప్ లో వార్డు ప్రజలు, కార్యకర్తల సమక్షంలో సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్బంగా వార్డు ప్రజలు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల లత, కట్ట జల, స్రవంతి, చంద్రబాగ భూమన్న, లక్ష్మణ్, ఆనంద్, రాజలింగం, దేవదాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం

పెద్దపులి నాగారం గ్రామంలో జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ తో గ్రామగ్రామన పాదయాత్ర
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో... అలాగే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆవుల యాదయ్య కాకిశ్వర్, మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య, ఆధ్వరంలో యాత్రలో పెద్దపులి నాగారం గ్రామం ,ఈ గ్రామాలలో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ సమావేశనికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్ ,ఏనుగు జంగారెడ్డి, మాట్లాడుతూ జై భీమ్ జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రక్రియ మొదలుపెట్టింది అన్నారు ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను ప్రజలు వివరించాలని పార్టీ నేతలు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమానత్వం చైతన్యవంతం చేశారని అన్నారు. 11 ఏళ్లగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందనిమండిపడ్డారు.జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ తీసుకుందని అన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ శ్రేణులు బిజెపి చేసినటువంటి కుట్రలు ప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత మనదే అని ఆయన ఇది ఒక కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయి మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ ఈ యొక్క కార్యక్రమాలను విజయవంతం చేయాలని మనవి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే అని ఆయన సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.యాదయ్య, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ హరికిషన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి యాచారం జంగయ్య,మంత్రి బలరాజ్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ , పెద్దపులినాగారం గ్రామానికి చెందిన.. మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి, మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ,,మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్,మహేశ్వరం నియోజవర్గం ఐఎన్టీయూసీ కార్మిక శాఖ నడికుడ శివ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, పెద్దపులి నాగారం ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు అన్వర్,నరసింహ,శ్రీశైలం,ఫైజల్,సిద్ధులు, నందిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు షరీఫ్, పెద్దతండ అధ్యక్షులు రాజు,ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్, మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్, మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూర్ రాజు డబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్,మాణిక్యమ గుడా గ్రామ శాఖ అధ్యక్షులు లోకేశ్వర్ రెడ్డిఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు వడ్డేమోని దావీదు,పాండు నాయక్, పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు పాండు,కల్వకోల్ లక్ష్మీనారాయణ, గోపాల్ రెడ్డి ,చిన్నతుప్ప గ్రామ మాజీ సర్పంచ్ పోలపల్లి శ్రీనివాస్,కొమురయ్య,వెంకటేష్ గౌడ్, ఒత్తుల నారాయణ,సుభాష్ ,కొల్లపడ్కల్ మాజీ సర్పంచ్ యాదయ్య,దుబ్బచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు పాపయ్య బాల్రెడ్డి సుధాకర్, కోళ్ల పడకల్ మాణిక్యం దుబ్బచర్ల రాజు,తొంట ఈశ్వరయ్య, అర్చన నాయక్,నరసింహ నాయక్ దేవ్ సింగ్, తోట రవి, ఎర్ర శంకరయ్య ,గోల్కొండ శ్రీనివాస్,ఆకాష్,ఆదిల్ గణేష్,శ్రీశైలం మన్ననపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,మహేశ్వరం మండల్ ఎస్సీ సెల్ కేఎల్ఆర్ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్ అధ్యక్షులు పెండాల బాలరాజు, మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## పోషణ భక్షము మహోత్సవ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలంలోశివన్న గూడెం ,కొండూరు గ్రామాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాజెక్టు సిడిపిఓ సక్కుబాయి ఈ సంవత్సరం పోషణ పక్షంలోని థీమ్స్ ,వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీ స్త్రీలు ఎర్లీ రిజిస్ట్రేషన్ మరియు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని ,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పోషక ఆహార లోపం వలన కలిగే నష్టాల వ్యాధి నిరోధక శక్తి ,పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత రక్తహీనత వలన కలిగే నష్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిడిఓ సక్కుబాయి, సూపర్వైజర్ శ్రీలత ,యశోద ,అంగన్వాడి టీచర్లు ,సెక్రెటరీ లక్ష్మీ సౌజన్య, ఆశ మరియు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 10 ఏప్రిల్ 2025





బీజే పీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ రోజు తరిగొప్పుల మండలం అంకుషాపూర్ దుర్గామాత గుడి వద్ద బిజెపి క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజు అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మీద చేస్తున్న యాత్రలు బూటక నాటకమని రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని రెండుసార్ల ఓడించిన ఘనత కాంగ్రెస్ అయితే బాబా సాహెబ్ అంబేద్కర్ కు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించింది బిజెపి అని అన్నారు భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పార్టీ బిజెపి అని అన్నారు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఉచిత రేషన్ లో భాగంగా సన్నబియ్యం ఇచ్చేది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని దీని కోసం పార్టీ కార్యకర్తలు శక్తి కి మించి పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, కాలువల రజనీకాంత్, జిల సతీష్ యాదవ్, రాజు యాదవ్, చిలువేరి వెంకటేష్, శ్రీకాంత్ నాయక్ ,సుమన్ నాయక్, రాజశేఖర్ బాపు రాజు ,బొడ్డు నాగార్జున అరవింద్ ,, హరీష్ , రంజిత్, హరీష్ అనిల్ ,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## తుడందెబ్బ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లందు బహిరంగ సభ ను జయప్రదం చేయండిప్రజా గొంతుక న్యూస్ గంగారాం



గంగారం మండల కేంద్రంలో తుడందెబ్బ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. ఎస్టీ లలో అభివృద్ధి చెందిన కులాలను కలపడం వల్ల అనాదిగా ఎస్టీ ల్లో కొనసాగుతున్న ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆయన అన్నారు. ఆదివాసీలు సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఎస్టీ లలో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో తుడందెబ్బ జరుప తలపెట్టిన బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, జిల్లా అధ్యక్షులు సువర్ణపక వెంకటరత్నం, పుణెం సందీప్, పెనుక వెంకన్న, బొల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ ఉయ్యాల నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 10)సూర్యాపేట:



సీనియర్ పాత్రికేయులు ఉయ్యాల నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో బుధవారం కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా పత్రికా రంగంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు ను సంపాదించుకున్నారని అన్నారు. విశ్లేషణాత్మక కథనాలు అందిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తలు అందిస్తున్నారని తెలిపారు. భగవంతుడు ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిజరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు బంటు కృష్ణ, రాపర్తి మహేష్, కొండ శ్రీనివాస్ రావు,బచ్చు పురుషోత్తం, అయినాల శ్రీనివాస్, కొండ్లె కృష్ణయ్య,పి,మల్లి ఖార్జున్, దుర్గం బాలు,తండు వెంకటేష్ గౌడ్,దోస పాటి అజయ్ కుమార్, వల్దాస్ శంకర్, ఫ్రైమ్ నైన్ ప్రవీణ్,జి, ప్రభాకర్,ఎస్ ఎన్ 9పాషా, టిపి టి ఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె, నరసింహారావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, సురేందర్,చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు

# ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రజా గొంతుక న్యూస్( జమ్మికుంట )ప్రతినిధి రాజు యాదవ్
తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము.



ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మాట్లాడుతూ శ్రీరాముల పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 150 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గ్యారంపల్లి సంతోష్,రైతులు శ్రీకాంత్, శంకర్రావు, రమేష్, పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జనగామ జిల్లా నర్మట్ట మండలంలో



వివిధ గ్రామాలలో వరి కొనుగోలు ధాన్యాలు సెంటర్లను చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. షెడ్యూల్లో సూచించిన సమయం కంటే ఆలస్యంగా ఎమ్మెల్యే రావడంతో హనుమంతపూర్ లో కాంగ్రెస్ నాయకులకు బి ఆర్ఎస్ నాయకులకు కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది ఈ క్రమంలో నర్మెట ఎస్ఐ సి ఐ కలుగజేసుకుని ఇరువర్గాలను సద్ది చెప్పారు, అనంతరం ఎమ్మెల్యే రాకతో మల్కాపేటలో కొబ్బరికాయలను కొట్టి ప్రారంభించారు.

# పెద్ద మారుర్ లో పోషణ పక్వాడ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఏప్రిల్ 10:%-



%చిన్నంబావి మండలం పెద్దమరూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు నిర్వహించడం జరుగుతుంది. బాలింతలు, గర్భవతులు, రక్తహీనత లేకుండా పోషకాలు గల ఆహారం ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు తీసుకోవాలని, రక్తహీనత ఎక్కువగా కౌమార దశలో ఉన్న పిల్లలు గర్భవతులు, బాలింతలు, పిల్లలో ఎక్కువగా ఉంటుంది కాబట్టి వీరు ఎక్కువగా ఆహారం తీసుకోవాలని, ఆహారంతో పాటు పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, అంగన్వాడీ కార్యకర్తలు బి గోవిందమ్మ, యస్ గోవిందమ్మ, అరుణ, ప్రాథమిక పాఠశాల ,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గర్భవతులు, బాలింతలు, ఆశ, కిషోరబాలికలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య):




మర్రిగూడ మండలంలో శివన్నగూడ, కొండూరు గ్రామాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ సక్కుబాయి ఈ సంవత్సర పోషణ పక్షంలోని థీమ్స్, వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీ స్త్రీలు ఎర్లీ రిజిస్ట్రేషన్ మరియు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని ,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పోషకాహార లోపం వలన కలిగే నష్టాలు వ్యాధి ,నిరోధక శక్తి ,పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత రక్తహీనత వలన కలిగే నష్టాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిడిఓ సక్కుబాయి, సూపర్వైజర్ శ్రీలత ,యశోద ,అంగన్వాడి టీచర్లు, సెక్రటరీ లక్ష్మీ సౌజన్య, ఆశ ,మరియు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషన అభియాన్ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్



గురువారం రోజు జమ్మికుంట మేదరివాడ అంగన్వాడి కేంద్రంలో పోషన అభియాన్ లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిం నిర్వహిం జరిగినది. ఇందులో భాగంగా తల్లులు 1000 రోజుల గురించి సూపర్ వైజర్ అవగాహన కల్పివడం జరిగింది. అదేవిధంగా గర్భిని, బాలింతలకు. తల్లులకు పోషకాహారం గురించి, చిరుదాన్యాలు, ఆకుకూరల గురించి అవగాహన ఇవ్వడం జరిగింది. గర్భిణీలో రక్తహిత నివారణకు సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. 6 నెలలు నిండిన జిల్లలకు అన్న ప్రాసరన చేయడం జరిగింది. మరియు ఫ్రీ స్కూల్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసి డి ఎస్ సూపర్వైజర్ శిరీష్ , అంగన్వాడీ టీచర్లు కవిత,పద్మ ,బి.శారద, ఎ.రమా పాల్గోన్నారు.

# హాలియా పురపాలక ప్రజలకు మంచినీటి ట్యాంకర్ ప్రారంభోత్సవం.చేసిన- ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా :ఏప్రిల్:10



హాలియా పట్టణ ప్రజలకు మరింత మెరుగైన శానిటేషన్ మరియు మంచినీటి సేవలు అందించేందుకు పురపాలక సంఘం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.12.96 లక్షల వ్యయంతో 5500 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకర్ ను హాలియా మున్సిపాలిటీ నేడు అందుబాటులోకి తెచ్చింది. ఈ ట్యాంకర్ ను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి 10.04.2025 రోజున 04:00 గంటలకు హాలియా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై ప్రభుత్వం ఎంతో దృష్టి పెట్టిన విషయాన్ని హైలైట్ చేశారు. హాలియా మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. రామ దుర్గారెడ్డి ప్రధానంగా పాలుపంచుకున్నారు. ఆయన పట్టణంలో శానిటేషన్ మరియు త్రాగునీటి అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉన్నారు. పట్టణ శుభ్రత కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు

# శుక్రవారం వరంగల్ లో జాబ్ మేళా

-నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపు
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ తూర్పు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ,యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నేడు(శుక్రవారం)జరగనుంది. వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. ఈ మేరకు మంత్రి సురేఖ గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని,తమ పేరును నమోదు చేసుకొని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టరులో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు హొటల్స్,కన్వెన్షన్ లో ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు..

# నల్లగొండ జిల్లాలో నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 కొండమల్లేపల్లి.




పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.

# రాజీవ్ యువ వికాసం.. దరఖాస్తుల పరిశీలన

డిఎల్ పిఓ సురేష్ బాబు పాపన్నపేట,ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక):

మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి డీఎల్పీవో సురేష్ బాబు పరిశీలించారు. ఈసందర్భంగా సీనియర్ సహాయకులు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



# గ్రామస్థుల..హర్షం

పాపన్నపేట,ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక):

పాపన్నపేట డిసీసీబీ బ్యాంకు జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబర్చడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం బ్యాంకు మేనేజర్ కిషన్,సిబ్బంది కి స్థానిక ఫోటో,వీడియో గ్రాఫర్ శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు.



# మూడు మున్సిపాలిటీలకు ఒకే కమిషనర్

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 /భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలోని మూడు ముఖ్యమైన మున్సిపాలిటీలైన కొత్తగూడెం, అశ్వరావుపేట మరియు పాల్వంచలకు ఒకే కమిషనర్ ఉండటంతో పాలనపరమైన సమస్యలు తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా ఏ గ్రేడ్ స్థాయి మున్సిపాలిటీ అయిన కొత్తగూడెంకు ప్రత్యేక కమిషనర్ లేకపోవడంతో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత ప్రస్తుతం అదనంగా కొత్తగూడెం మరియు అశ్వరావుపేట మున్సిపాలిటీల బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు. ఒకే అధికారి మూడు మున్సిపాలిటీలకు సమయం కేటాయించాల్సి రావడంతో ఏ ఒక్క మున్సిపాలిటీపై కూడా ఆమె పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. దీని ప్రభావం నేరుగా అభివృద్ధి పనులపై పడుతోంది.కొత్తగూడెం మున్సిపాలిటీ ఏ గ్రేడ్ స్థాయి కలిగినప్పటికీ, ఇక్కడ కమిషనర్ లేకపోవడంతో పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభం కావడం లేదు. ఇప్పటికే మొదలైన పనులు పర్యవేక్షణ లేక ముందుకు సాగడం లేదు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి ముఖ్యమైన పనులు నిలిచిపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇక్కడ కూడా శాశ్వత కమిషనర్ లేకపోవడంతో పాలన గాడి తప్పింది. పాల్వంచ కమిషనర్ అదనపు బాధ్యతలు చూస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.ఒకే కమిషనర్ మూడు మున్సిపాలిటీల బాధ్యతలు నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి సరైన అధికారి అందుబాటులో లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లినా పనులు సకాలంలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా కొత్తగూడెం లాంటి పెద్ద మున్సిపాలిటీకి పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడం అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారింది. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై తక్షణమే దృష్టి సారించి, కొత్తగూడెం, అశ్వరావుపేట మున్సిపాలిటీలకు ప్రత్యేక కమిషనర్లను నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పాలనను గాడిలో పెట్టడానికి మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఇది అత్యంత అవసరమని వారు పేర్కొంటున్నారు. లేనిపక్షంలో ఈ మూడు మున్సిపాలిటీల ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.



# అంబేద్కర్ ఆశయసాధనతో యువత విద్యార్థులు ముందుకు సాగాలి

నేలకొండపల్లి ఎంఈఓ బి చలపతిరావు
ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

గువ్వల గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణకు దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంఘోజు విజయ కుమారి 30 వేల సొంత ఖర్చులతోఐరన్ రాడ్ తో మెట్లను తయారు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు హాజరై ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఉపాధ్యాయురాలు విజయ కుమారి ని అభినందించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలను, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు నడవాలని, ఆయన నడిచిన దారిలో అందరూ నడవాలని ఆయన కల్పించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి గతంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయురాలు నాగమణి , గ్రామ యూత్ కమిటీ సభ్యులు దశరథ్ గ్రామ పెద్దలు, యువకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్ ప్రజా గొంతుక ఏప్రిల్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:పెంచిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్.కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెంచిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ములకలపల్లి మండలం కొత్త గుండాలపాడు పంచాయతీలో చలమన్ నగర్ గ్రామంలో గ్యాస్ బండతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నుపా భాస్కర్ మాట్లాడుతూ.అంతర్జాతీయంగా డీజిల్,గ్యాస్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో ధరలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాల వలన అన్ని నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతాయని అన్నారు.ఇప్పటికే అన్ని నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పేద మధ్యతరగతి ప్రజలకు పెనుబారంగా మారయ్యని,పేదలు మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి సమయంలో ఇలా గ్యాస్ డీజిల్ పెట్రోల్ వంటి ముడిచారుకు ధరలు పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పెంచిన గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెలకం చలమన్న నాయకులు బొగ్గం రాజేష్,వెలకం వెంకటేష్,మడకం లక్ష్మి,అప్కా లాలమ్మ,కుర్సం కన్నమ్మ,మడకం రాజు,కణితి రాజు,సోయం దేశయ్య,కారం రాజు,సోయం రాము,అప్కా భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుట్టీస్ బేబీ స్టూడియో ను ప్రారంభించిన

నగర మేయర్ నీరజ, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 10)సూర్యాపేట:



ఎస్ఎఫ్ ఎస్ ఖాన్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన కుట్టిస్ బేబీ స్టూడియో ను గురువారం ఖమ్మం నగర మేయర్ నీరజ, తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫి అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ చైర్మన్ తమ్మ శ్రీనివాస రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ప్రధాన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాదు లాంటి మహా నగరాలకు వెళ్లకుండా ఖమ్మం పట్టణంలో బేబీ ఇండోర్ అవుట్ డోర్ స్టూడియోను ప్రారంభించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఫోటోగ్రాఫర్లందరూ దీనిని వినియోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లోఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ గౌడ్ , ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర, ఖమ్మం జిల్లా సెక్రెటరీ పిన్నం కనకరావు , ట్రెజరర్ తిరుపతి రావు ,జిల్లా ఉపాధ్యక్షులు ఒమేగా శ్రీకాంత్ , ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు హరేంద్ర నాథ్ , ఖమ్మం టౌన్ అధ్యక్షులు కమఠం రఘు , సెక్రెటరీ కె ఎస్ బాబా, జిల్లా, పట్టణ నాయకులు, కమిటీ సభ్యులు భూమ మధు, కిషోర్, శివ, కార్తిక్,రామోంహన్, క్లిక్ శ్రీనివాస్ , బొమ్మల వెంకన్న , తెనాలి నాగు, తెనాలి రవి , కరీంనగర్ వాసు , ఆర్ ఫిలిమ్స్ రవీంద్ర , స్టూడియో ఎన్ మురళి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్టాల నుండి వచ్చిన పులువురు ప్రముఖ ఫోటోగ్రాఫర్ లు ఖాన్ ను ఈ సందర్భంగా అభినందించారు.

# ఆర్టీఓ కార్యాలయం వద్ద నడి రోడ్డుపై విద్యుత్ స్తంభం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)

:గ్రేటర్ వరంగల్ నగరంలోని ఆర్టీఓ కార్యాలయం ప్రధాన రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నగరంలోని ఆర్టీఓ కార్యాలయంకు వెహికల్ రిజిస్ట్రేషన్ మరియు తదితర పనులపై పలు విధాల వెహికల్స్ తో పెద్ద మొత్తంలో ప్రజలు సంచరిస్తుంటారు.ఇదే క్రమంలో విద్యుత్ స్తంభం నడి రోడ్డుపై ఉండడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు మరియు వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తమ నిర్లక్ష్య విధానాన్ని మార్చుకొని నడి రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



# ప్రతి కూడలిని సుందర శోభితవనంగా తీర్చిదిద్దుతున్నాం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తాల వద్ద చేపట్టిన సుందరికరించి, విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడళ్లను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలి ని సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందనీ అన్నారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగింది, ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగిందన్నారు. పిల్లలు, వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా , కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి కూడలిని ఒ%ఎ%క పరిపూర్ణ రూపంలో అందుబాటులోకి తెస్తున్నాం.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జైపాల్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక ) :

ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీనియర్ నాయకులు కీ !!శే!! సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నిగురువారం ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.ముందుగా చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని%ఎ% కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 10 కొండమల్లేపల్లి.




లంబాడి ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఎం ఇంటిని ముట్టడించడం జరిగింది వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ లంబాడా ఎమ్మెల్యేలకు మంత్రి స్థానంలో కల్పించకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడి లా లడయి రేవంత్ రెడ్డి ఈరోజు నువ్వు మా ఎమ్మెల్యేలకు మంత్రి స్థానంలో కల్పించాలి లేకపోతే పోతే మాత్రం మా లంబాడీల సత్తా ఏందో చూపించాల్సి వస్తుంది ఇప్పటినుంచి కాస్కో బిడ్డ మా తడక ఏంటో చూపిస్తాం జై సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షుడు కోర చందు నాయక్, సేవాలల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, రాష్ట్ర నాయకులు రమావత్ అభిషేక్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శీను నాయక్ జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, సేవాలాల్ బంజారా సంఘం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి , రాష్ట్ర నాయకురాలు శాంతి భాయ్ జాతీయ ఉపాధ్యక్షుడు గణేష్ నాయక్ , సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీశ్రీశ్రీ చాంపులాల్ జాతర మహోత్సవం

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ చంపులాల్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 10)సూర్యాపేట:



జిల్లా చివ్వెంల మండలంలోని లక్ష్మీ నాయక్ తండ పరిధిలోని గుడి తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ చాంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవం స్థానిక గుడి వద్ద గిరిజన సంప్రదాయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భక్తులు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా శ్రీశ్రీశ్రీ చంపులాల్ జయంతి ఉత్సవాల్లో భక్తులు వారి మొక్కలను చెల్లించుకొని వేలాదిమంది ప్రజలతో కలసి డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ జాతర వేడుకలో దేవుని వేడుకొని మొక్కలు చెల్లించుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన చంపులాల్ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవుడి గుడికి అభివృద్ధికి నిధులను పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ నుండి ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు మంజూరు చేయించి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, వల్దాసు దేవేందర్,నాయకులు యాట ఉపేందర్, సైదిరెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మానాయక్, చివేముల మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవీందర్ నాయక్, మోహన్ నాయక్, అనిల్ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక) :

చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో జమైత్ ఉల్ అన్సార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం తర్వాత ప్రతీ ఏడాది ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా నిర్వహించే ఈద్ మిలాపలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈద్ మిలాప్ జరుపుకుంటారని అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం రాష్ట్ర ప్ర భుత్వం ఎన్నో కార్యక్రమాలకు చేపడుతోందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్ ,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్ మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, యూసఫ్, అంజాద్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ శోభా యాత్రకు...

గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ఆహ్వానం...
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (ప్రజా గొంతుక ):

విశ్వహిందూ పరిషత్, బజారంగ్ దళ్ సభ్యులువిశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈనెల 12వ తేదీన జరిగే హనుమాన్ శోభాయాత్ర కు గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ని గద్వాల కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రం ఇచ్చి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు పూడూర్ చిన్నయ్య, పెద్దపల్లి అజయ్, కురుమన్న, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎం. కె .ప్రవీణ్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# చౌడాపూర్ మండల కేంద్రంలో ని ఎమ్మార్వో ఎంపీడీఓ ఆవరణంలో

చౌడాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి గారు

ఆధ్వర్యంలో మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేటటువంటి ప్రజలకు వేసవికాలం నీటి దాహం తీర్చేందుకు చలివేంద్రం చౌడపూర్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడం జరిగింది చలివేంద్ర కేంద్రాన్ని మండల %వీ=చా% ప్రభులు సార్. ఎంపీడీఓ సోమలింగం మండల వ్యవసాయ అధికారి పరిమళ గారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ

పేదలపై పన్నులు,సంపన్నులకు రాయితీలు నరేంద్ర మోడీ నయా వంచన పాలన
మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము తీవ్ర విమర్శ
ప్రజా గొంతుక ఏప్రిల్ 10 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట:వంట గ్యాస్,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని,పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపుడి రాము.తీవ్రంగా విమర్శంచారు.గురువారం నాడు కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దమ్మపేట మండల కేంద్రంలో,లింగాలపల్లి,జమేదారు బంజరు,గురవాయిగూడెం పార్కల గండి,గండుగలపల్లి గ్రామాలలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ.ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్లకు కొమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు,పన్నులు పెంచి వాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు.ప్రపంచవ్యాప్తంగా చమురు-కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్,వంట గ్యాస్,డీజిల్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు.మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడని అన్నారు.ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు.ధరలు,నిరుద్యోగం,ఆకలి,పేదరికం,ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా,పరిష్కరించకుండ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఇట్లా ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయం అన్నారు.కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది ఏమిలేదని అన్నారు.కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు.ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను ఉపసంహారించుకోవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు కాకా రమేష్,రామ రాముడు,చాపా ముత్యాలరావు,వాడే గిరి,సున్నం జగన్,సోయం సీతారాములు,తాటి ముత్యాలరావు,కేసరి చిన్న వెంకటేష్,కాకా మహాలక్ష్మి,వూకే సరస్వతి,వాడే శ్రీను తదితరులు పాల్గొన్నారు


# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.....




శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 10 (ప్రజాగొంతుక) : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు పిలుపునిచ్చారు. గురువారం మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగారావు అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఏప్రిల్ 27 న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లు రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ 15 నెలల కాలంలో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లా రెడ్డి, హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్ మల్లేష్,తిరుమల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, భద్రయ్య, సతీష్ రావు, అలాఉద్దీన్ పటేల్, రాములు, పెద్ద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న



ప్రజా గొంతుక జనగామ నియోజకవర్గం రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. చేర్యాల మార్కెట్ యార్డులో, నర్మెట మండలం బొమ్మకూరు గ్రామంలో, హనుమంతపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతన్న ప్రభుత్వమని, రైతుని రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. రైతులు ఎవరు దళారులను నమ్మి వడ్లను విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వడ్లకు గిట్టుబాటు ధర లభిస్తుందని, సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు. వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,జనగామ జిల్లా ఉప అధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి , కృష్ణ గౌడ్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, నర్మెట మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎసర్ల అంజయ్య, ధారావత్ లక్ష్మి , మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యం, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, పులి రేణుక తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.







# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజా గొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలోని ఎమ్మార్వో,ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండల ఇంచార్జ్ ఎంపిఓ,చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి గురువారం రోజున చౌడాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మండల తహసీల్దార్ ప్రభులు,ఎంపీడీఓ సోమలింగం,మండల వ్యవసాయ అధికారి పరిమళ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను తగ్గించాలని బచ్చన్నపేటలోని జనగామ సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ధరల భారాలు మోపుతుందని అన్నారు. దేశ ప్రజలపై పన్నుల పేరుతో అధిక ధరలపన్నులు వేస్తూనడ్డి విరుస్తుందని దేశ ప్రజల పైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ అలాగే ధరల భారాలు మోపుతూ... పేదల పొట్ట గొడుతూ... అంబానీ ఆదని లాంటి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తూ... వారికి ఊడిగం చేస్తుందని అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గోలకొండ ఈదమ్మ, నాయకులు గుండ రవి, గంధ మల్ల నరసింహ స్వామి, గంగరబోయిన సమ్మయ్య, కుడుదుల సిద్దయ్య, శ్రీపతి మల్లయ్య, బత్తుల బాలయ్య, కొమ్ము శిరీష, కొలుగూరి రాణి, కడప లక్ష్మి, కస్తూరి కవిత నవనీత, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లి, కొడవటూర్ గ్రామాలలో పిఎసిఎస్ ,ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యముకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో బాలస్వామి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, మూసిని రాజు, కృష్ణంరాజు, ఎండి షబ్బీర్, ఇమ్మడి జితేందర్ రెడ్డి, ఎండి జావేద్, కాపర్తి హరిప్రసాద్, గాలి తిరుపతి, మల్లం శ్రీనివాస్ గౌడ్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కరికే కరుణాకర్, ఐకెపి సీసీలు సత్యనారాయణ, నరసింహులు, కందుకూరి లక్ష్మి , వివో ఏలు మల్లం శోభ, గంగం వాణి, కొనుగోలు కమిటీ సభ్యులు.ఏ. మమత, ఎన్. కవిత, బి నిర్మల, కె మహేశ్వరి హమాలీ సంఘం నాయకులు ఎం. మల్లయ్య, బి. గణేష్ , గ్రామ రైతులు , మాజీ ప్రజా ప్రతినిధులు పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.